# "అమ్మా నాన్న చాక్లెట్లు తెచ్చాడే!..." కుర్చీఎక్కి వంకెకు తగిలించిన తండ్రిచొక్కా జేబులోనుండి చాక్లెట పాకెట్‌ను బయటికి తీస్తూ ప్రకటించాడు ఆరేళ్ళ రామారావు పుత్రరత్నం సుబ్బులు.

వాడి ప్రకటన అదే గదిలో తడిక కవతల వంట చేస్తున్న రామారావు భార్య సత్యవతికి, అక్కడే కూర్చుని పోపుల పెట్టెలోని ఆవాల్ని, మెంతుల్ని కలబోసి ఆనందిస్తున్న మూడేళ్ళ కిట్టిగాడికి, బియ్యం కడగడానికి బిందెలో నీళ్ళుముంచి తల్లికిస్తున్న అయిదేళ్ళ అనంతలక్ష్మికి, వాకిట్లో బండమీద కూర్చుని కాలువలో పారుతున్న వాననీట్లో కాగితపు పడవ లేసుకుంటూ ఆనందిస్తున్న నాలుగేళ్ళ సత్తిగాడికి, తండ్రి భయానికి ఆ గదిలోనే పుస్తకం ముందెట్టుకు కూర్చుని, అల్లంత దూరంలో బెచ్చాలాడుతున్న కుర్రాళ్ళనే గమనిస్తున్న సీనుగాడికీ కూడా బోలెడు ఆశ్చర్యం కలిగించింది.

"నాన్న చాక్లెట్లు తెచ్చాడా!!...." అంటూ తమ తమ పన్లు మానేసి వచ్చారు వాళ్ళంతా ప్రపంచ వింతల్లో అదొక వింతలా ఆశ్చర్యపోతూ

తండ్రి జేబులో చాక్లెట్ల వునికిని కనుక్కున్న సుబ్బులు అమెరికాకు సముద్ర మార్గం కనుక్కున్న కొలంబస్ కంటె మించిన ఆనందంతో పాకెట్ విప్పబోతుండగా అడుగుల చప్పుడయింది. దొడ్లో బావిగట్టుమీద స్నానం చేసి తడి తుండుగుడతో తుడుచుకుంటూ వస్తున్న రామారావును చూసి "పిల్లలకు చాక్లెట్లు తెచ్చారటగా!" అని అడిగింది సత్యవతి భర్త కామధేనువును తెచ్చి పెరట్లో కట్టేసినంతగా సంబరపడిపోతూ!....

రామారావు అరసెకనులో విభ్రాంతి నుండి తేరుకుని అంతలో వ్యగ్రుడయిపోయి. "అరేయ్.... ఎవర్రా వాటిని తీసింది?" అంటూ ఒక్క అంగలో ముందు భాగంలో కొచ్చాడు....

కుర్చీ మీదున్న కుర్రాడ్ని చూడగానే వాడి మీదకు లంఘించబోయ్యాడు........ రానున్న ప్రమాదాన్ని ముందే పసిగట్టిన వాడైన సుబ్బులు చేతిలో పాకెట్‌తో సహా కుర్చీ మీంచి ఒక్కదూకు దూకేసి పరుగు లంకించుకున్నాడు ..

రామారావు వుంటున్నది పెద్ద కాంపౌండ్‌లో ఒక అవుట్ హౌస్‌లో....సుబ్బులు



తేజోవతి

గాడు దొరక్క దొరక్క దొరికిన పెన్నిధిని కాపాడుకోడం కోసం ఆ కాంపౌండ్ అంతా పరుగులు పెడుతుంటే ఆ తుండుగుడ్డతోనే వెంటపడ్డాడు రామారావు. అతడికి అలుపొస్తోంది... విసుగొచ్చి.

వెధవలు ....వెధవలు.... కడుపులో దాచుకున్నా కబళిస్తారీ గర్భశత్రుపు వెధవలు-అని తిట్టుకుని వాడ్ని పట్టుకుని రమ్మని సీనుగాడ్ని, సత్తిగాడ్ని పంపించి ఎలాగైతేనేం పట్టుకున్నాడు ... చాక్లెట్లకు బదులు వాడికొక లెంపకాయ నిచ్చి ఆ కవరు లాక్కున్నాడు రామారావు.

"అదేమిటి-వాటిని పిల్లలకు పెట్టకుండా మీరు తినడానికి తెచ్చుకున్నారా .... యిదెక్కడి విడ్డూరం!...." అంటూ విస్తుపోయింది సత్యవతి

"నేను తినడానికి తెచ్చుకున్నానా!.... నా శ్రాద్ధం పెట్టుకోడానికి తెచ్చుకున్నాను. వెధవది ...యీ కొంపలో ప్రతి దానికీ ఆరాటమే...." అని విసుక్కుంటూ అప్పటికప్పుడే బట్టలేసుకుని బయటకు వెళ్ళిపోయ్యాడు రామారావు.

లెంపకాయతింటే తిన్నాడుకాని ఒకటో, రెండో చాక్లెట్లయినా దొరికాయి సుబ్బులుకు. తమకా అదృష్టం కూడా లేకుండా పోయిందని ఉక్రోషంగా లేసున్నారు మిగతా పిల్లలు....

రామారావు ఆ కవరు పదిలంగా జేబులో పెటుకుని సరాసరి ఆఫీసరు గారింటికి వెళ్ళాడు. అక్కడ వాకిట్లో కడుగు పెట్టగానే యింటి ముందు ఆడుకుంటున్న ఆఫీసరుగారి అబ్బాయిలు కన్పించారు.... అతడి ముఖం ఆనందంతో వికసించింది.... ఆ పిల్లలసలు కనబడతారో కనబడరోనని యిందాకటి నుండి భయపడుతున్న అతడు "అమ్మయ్య" అని తేలిగ్గా గాలి పీల్చుకుని. "బాబూ మీ నాన్న గారున్నారా?" అని అడిగాడు. ఆ వేళప్పుడు ఆయన కాంపుకెళ్ళి ఉంటారని తెలిసినా....

"మా డాడీనా... లేరు..." అసహ్యంగా తెలుగులో నాన్నగారు అంటూ అడిగిన యీ శాల్తీ ఎవరా అన్నట్టు అతడ్ని చూస్తూ చెప్పాడు రెండోవాడు


తెల్లగా, బొద్దుగా, ముద్దుగా వున్న ఆ పిల్లల్ని, చీమిడి ముక్కులతో వుండే తన పిల్లలతో పోల్చుకుంటూ ఎలాగైనా ఆఫీసర్ల పిల్లలు ఆఫీసర్ల పిల్లలే... తండ్రి హోదానుబట్టి పిల్లలే పుడతారో లేక పిల్లల అందాన్నిబట్టి తండ్రుల హోదాలొస్తాయో ఆ క్షణాన తేల్చుకోలేక, "మీ పేర్లేమిటి బాబూ?" అని అడిగాడు.

"నా పేరు సునీల్.... మా తమ్ముడి పేరు అనిల్..." అని పెదవాడు చెబుతుంటే.... ఆఫీసర్ పిల్లల పేర్లు కూడా తగ్గట్టే వుంటాయి. సుబ్బిగాడు, సత్తిగాడు ఎంచుకుంటాయి.... అనుకున్నాడు రామారావు ఆ క్షణాన ఆ పేరు తన పిల్లలకు తనే పెట్టాడన్న మాట మర్చిపోయి....

రామారావు వాళ్ళిద్దరి దగ్గర కూర్చున్నాడు... ఆ మాటా, యీ మాటా అడిగాడు వచ్చేసేటప్పుడు చాకొలెట్లపాకెట్ చేతిలో పెట్టి వచ్చేశాడు....

ఇక్కడ రామారావును గురించి రెండు మాటలు చెప్పాలి. అతడో ఆఫీసులో గుమాస్తా అని. అతడు తెగ భయస్తుడని చెప్పాల్సిన పని లేదు. ఎంత భయస్తుడంటే రెండు చేతులా సంపాదించుకోడానికి వీలున్న వుద్యోగమైనా అమ్మో పట్టుబడిపోతానేమో నన్న భయంతో రెండో చేతిని వుపయోగించడు.

ఇక యిద్దరు పిల్లల తర్వాత ఆపరేషన్ చేయించుకుందామనుకొని కూడా అయ్యో



# పాపం రామారావు!

తేజోవతి

దేముడిచ్చిన పిల్లల్ని కాదనడం ఎంత పాపంరా' అన్న [illegible] అదిమానేశాడు

రామారావు ఆఫీసులో గతంలో వుండే అధికారి రెండు చేతులా సంపాయించే వాళ్ళంటే యిష్టపడేవాడు అది చేతకాని రామారావంటే గిట్టక అక్షయ పాత్రలా ఎంత చేసినా తరగని పని వుండే 'సీటు'కు బదలాయించాడు అతగాడ్ని.

అసలు ప్రతి ఆఫీసులో, ఆఫీసేమిటి ప్రతిచోటా కూడా రెండు రకాల వాళ్ళుంటారు. ఒకరు బ్రతక నేర్చినవాళ్ళు.... అలాంటి వాళ్ళు ఆఫీసుకు లేటుగా వచ్చి ముందుగా వచ్చికూచున్న వాళ్ళను దబాయించేయగలరు.... తమ పనినికూడా అవ

తలవాళ్ళనెత్తిన రుద్ది అలా జాలీగా తిరగగలరు.... అలా చెడికూడా ఆఫీసరుకు తాము మంచయి అస్తమానం అరవ చాకిరీ చేసేవాళ్ళంటే గిట్టకుండా చేసెయ్యగలరు!

ఇక రెండోరకంవాళ్ళు బ్రతకనేర్వని వాళ్ళు.... వాళ్ళకు చాకిరీ చెయ్యడం, తిట్లు తినడం యీ రెండే తెలుస్తాయి. రామారావు యీ రెండో తరహాకు చెందినవాడు. అందుకే ఆఫీసరుకు సరిపడకుండా పోతున్నాడు.

ఈ సారి క్రొత్తగా వచ్చిన ఆఫీసరు బల్లల కింద చేతుల రకం కాదని తెలిశాక అతడికి ప్రాణం లేచొచ్చింది. ఈయన్ను మంచి చేసుకుని తన వెనుకటి 'సీటు' సంపాయించాలని తాపత్రయం ... అయితే ఎప్పుడూ తుమ్మల్లో పొద్దు గూకినట్లు మొహం పెట్టుకునే ఆఫీసర్ని మంచి చేసుకోడం ఎలాగో మాత్రం ఒక పట్టాన తట్టలేదు రామారావుకు.

ఒక రోజు ఆఫీసులో తోటి వుద్యోగి సుందర్రావు ఆఫీసరుగారి అబ్బాయిల్ని సైకిలు మీదెక్కించుకుని తిప్పడం చూశాక అతడి కంటి మీద కునుకు మాయమైంది. సుందర్రావంటే అతడికి వీసను కింత లెక్క. గతంలో సుందర్రావు రామారావు వుండే సీట్లో వుండేవాడు. వెనుకటి ఆఫీసరుకు సుందర్రావు ఏం చెప్పాడో కానీ రామారావును సుందర్రావు సీటుకు, యితడ్ని అతడి సీటుకు మార్చారు. అది సుందర్రావుపనేనని అతడి నమ్మకం. అందుకే ఆఫీసర్ని మంచి చేసుకునే ప్రయత్నంలో తొలిదే యీ చాక్లెట్ల ఆయుధం.

మరునాడు చాలా సంతోషంగా వెళ్ళాడు రామారావు ఆఫీసుకు. ఆఫీసరు పిలిచి. "ఏమోయ్.... చాకెట్లు తెచ్చావటగా పిల్లలకు...." అంటాడని ఆశించకపోయినా ఒక చిరునవ్వు పారేస్తాడని అనుకున్నాడతగాడు. అయితే ఆ ఆఫీసరు మహాశయుడు తన ముందే తన యావదాస్తినీ తన యిష్టం లేకుండా దానధర్మాలుచేస్తున్నట్టుమొఖంపెట్టుకుకూర్చునేసరికి ఈ పిల్లలు యింట్లో వాళ్ళకి చెప్పకుండానే గుటకాయస్వాహా చెయ్యలేదుగదా అన్న అనుమానంవచ్చింది అతడికి. 'ఖర్మ- బోలెడుడబ్బుపోసికొనిపిల్లవెధవల చేతిలో ఒక్కటికూడా పెట్టకుండా తెచ్చి యిచ్చాను' అనుకున్నాడు.

అసలు ఏం జరుగుతుందో తెలుసుకోడానికే మరునాడు ఆఫీసరుగారింటికివెళ్ళిన రామారావును చూడగానే వచ్చి మీద పడిపోయారు పిల్లలు "ఏవీ చాక్లెట్లు తెచ్చావా!" అంటూ.

రామారావుకు ఏం చెయ్యడానికీ తోచలేదు. జవానును పంపించి తెప్పించుదామంటే ఒకడు నీళ్ళు పోస్తున్నాడు, ఒకడు మార్కెట్టుకు వెళ్ళాట్ట. కొనిపెట్టందే వదిలేట్టు లేరు యీ గడుగ్గాయిలు అనుకుంటూ తనే వాళ్ళిద్దర్నీ తీసుకువెళ్ళి దగ్గర్లో వున్న కిళ్ళీకొట్లో చెరికాసిని కొనిపెట్టాడు.

మూడోరోజు విసుగు చెందని విక్రమార్కుడిలా చాక్లెట్ల పొట్లంతో వెళ్ళిన రామారావు ఎదురొచ్చిన చిన్నవాడి చేతిలో పొట్లం పెట్టేశాడు.... అప్పుడే లోపలనుంచివచ్చిన పెద్దవాడు "నాకేవీ చాక్లెట్లు" అని గోల. చిన్నవాడు యివి యివ్వనని పేచీ. నాకు కావాలని పెద్దవాడు ఏడుపు. వాడి ఏడుపు చూసి లోపల వున్న వాళ్ళమ్మగారు తను కొట్టాననుకుంటుందేమో అని భయమేసి ఆ ఏడ్చేవాడ్ని అమాంతంగా ఎత్తుకు వెళ్ళిపోయి అవికొనిపెట్టాడు. అయితే ఆ పిల్లలు ఏం కొనిపెట్టినా బయటే తినేసి తల్లితోగానీ, తండ్రితోగానీ మాట మాత్రం చెబుతున్నట్లు లేదని అనుమానం వచ్చి ఒక రోజు "బాబూ యివి తీసుకు వెళ్ళి లోపల తినండమ్మా! బయటయితే కోతులొస్తాయి...." అని బుజ్జగించబోయాడు.

అబ్బో యిలాంటి ఎత్తులు మాకు తెలుసులే అన్నట్లు వాళ్ళిద్దరూ ఒక నవ్వు నవ్వేసి. "కోతులేవీ.... కోతులొస్తే మేమిలా వేస్తాం...." అంటూ చాక్లెట్లను విసరడం మొదలెట్టారు....

రామారావుకు కర్రపెట్టి వాళ్ళిద్దర్నీ లోపలకు గెంటా అన్నంత కోపం వచ్చింది! ....తేరగా వస్తే కోతులకూ వేస్తారు. కుక్కలకూ వేస్తారు అని పళ్ళు కొరుక్కున్నాడు....


ఇది యిలా వుండగా స్వీట్సు యింట్లో పెట్టే అవకాశం లేనందున పాపం వాటిని జేబులోనే పెట్టుకుని తిరగాల్సివస్తోంది అతడికి.... ఒకటి రెండుసార్లు జేబులో పెన్నో, ఏదో తియ్యబోతే బయటపడ్డ వాటిని చూసి ఆఫీసులోని ఆడ గుమాస్తాలు కిసుక్కున నవ్వి చాక్లెట్ల రామారావని బిరుదుకూడా ప్రసాదించారు. ఆ పేరు స్థిరపడిపోకముందే తను జాగ్రత్తపడడం మంచిదని యిక ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నాడు రామారావు.

అయితే అనుకోకుండా ఒక రోజు ఆఫీసరింటికి వెళ్ళిన రామారావుకు లోపల సుందర్రావు కనిపించాడు.

"అమ్మా.... శ్రీశైలం ప్రసాదమమ్మా.... తమరెప్పుడూ పూజలవీ చేస్తుంటారనీ తెలిసినవాళ్ళు వెళుతుంటే... ప్రత్యేకంగా తెప్పించాను" అంటున్నాడు. కర్టెన్ వెనుకనుండి లీలగా ఏదో పాకెట్ డైనింగ్ టేబిల్ మీద పెటడం కన్పించింది.

రైటో—కిటుకు పట్టేశానని మురిసిపోయ్యాడు రామారావు. మర్నాడు ఆఫీసుకు సెలవు పెట్టేసి యిరుగు పొరుగులోగాని, తెల్సిన వాళ్ళల్లోగాని ఎవరన్నా తిరుపతి వెళ్తున్నారేమోనని రోజు రోజంతా వాకబు చేశాడు.

మూడు రోజుల తర్వాత చంద్ర మండలం మీద అడుగు పెట్టినంత ఆనందంగా చేతిలో ఒక కవరుతో ఆఫీసరుగారిలు చేరుకున్నాడు. వాకిట్లోనే అల్సేషియను కుక్క



విజయాన్ని సాధించాలంటే తెలివిగా ఉంటూ తెలివి తక్కువ వానిలా అగుపడాలి.

—మాంటిక్యూ

* * *

మగవాడికి ఈ సృష్టిలో ప్రియురాలి అధరాలకు మించిన మధురిమ మరి దేనిలోనూ లభించదు.

—కార్లయిల్

పిల్లల్లా మీద పడ్డ పిల్లల్ని అతి కష్టం మీద తప్పించుకుని హాల్లో కొచ్చి. "అమ్మా...." అన్నాడు కంపించే స్వరంతో.

పక్కగదిలో యూ 'ఫోమ్' బెడ్ మీద పడుకుని వీకీ చదువుకుంటున్న ఆఫీసరుగారి భార్య తలెత్తి ఒకసారి చూసింది ఏమిటన్నట్లు ... ఆ చూపులో ఎవరు నువ్వు నన్నెందుకు డిస్టర్బ్ చేశావు .... అన్న విసుగు కన్పించింది.

ఆఫీసర్లకంటె మించిన దర్పముంటుంది వాళ్ళ భార్యల్లో అని తెలియని రామారావు ఆ చూపుకు బిత్తరపోయ్యాడు

అమ్మా తమరు భక్తిలో సక్కుబాయంతటి వారని తెలిసింది. మావాళ్ళు వెళ్తుంటే తమకోసమే యీ ప్రసాదం తెప్పించాను.... అని చెబ్దామనుకుని రిహార్సలు కూడా వేసుకొచ్చిన రామారావుకు నోటంట మాట రావడమే కష్టమైంది.

"పాకెట్టు.... పాకెట్టు...." అన్నాడు చేతిలో పాకెటు కొంచెం పైకెత్తిపెట్టి.

"అక్కడ టేబిల్ మీద పెట్టి వెళ్ళండి" హుకుం జారీచేసి మళ్ళీ తన పుస్తకంలో పడిపోయిందావిడ.

నీరుకారిపోయ్యాడు రామారావు...

తన రిహార్సలంతా ఏమైందో నోట మాటే రాలేదు చేసేదిలేక ఆ కవరు అక్కడ పెట్టి తిరుగుముఖం పట్టాడు.

లోపలకల్లా వెళ్ళి యిచ్చొచ్చానుగదా ఆఫీసరుగారికి తెలియకుండా ఎలా వుంటుందని చాలా ధైర్యంగా హుషారుగా ఆఫీసు కొచ్చాడు మర్నాడు రామారావు.

అతడింకా సీటులో కూర్చోనేలేదు ప్యూను పరుగెత్తుకొచ్చి "నిన్న ఆఫీసరుగారి అబ్బాయిలకు ఏమిటిచ్చావుట?" అని అడిగాడు.

ఆశ్చర్యపడిపోయ్యాడు రామారావు. ఇతడికెలా తెలిసింది తను ప్రసాదం పట్టుకెళ్ళి యిచ్చినట్లు అనుకుంటూ "ఏం లేదే ఏం లేదు. ఏదో కొంచెం తిరుపతి ప్రసాదం. తిరుపతి ప్రసాదం. అంతే." అన్నాడు తత్తరపడుతూ.

"ఏమో. ఏమిచ్చావో.... ఏం తిన్నారో ఆ పిల్లలకు మోషన్సుట. యిప్పుడే జీప్‌లో ఆస్పత్రికి తీసుకువెళ్ళి వస్తున్నాం. నువ్వేదో కవరు యిచ్చి వెళ్ళావని చెప్పిందట వాళ్ళమ్మగారు. ఆఫీసరుగారు ఫైరవుతున్నారు నీ మీద. ఈ రోజు అటుకేసి వెళ్ళకు ఎందుకేనా మంచిది" అని సలహా యిచ్చి వెళ్ళాడు.

తన అగర్భ శత్రువు నోటంట అలాంటి మాటలు విన్న రామారావుకు మొఖాన నెత్తురు చుక్క లేదు.

"ఓరి రాక్షసి పిల్లలూ అంతంత లావు తిరుపతి లడ్లూ, వడా రెండో కంటికివాడికి తెలియకుండా మీరే మింగేశార్రా!...." అని కూడా ఆశ్చర్యపోయ్యాడు.... అంతే కాదు తను యింత కష్టపడి ఆ స్వామి ప్రసాదం తెప్పించాడుకదా... ఆ దేముడు సాయం చెయడంపోయి యిలా చేసాడానని కోపంవచ్చి యిక ఆ తిరుపతి దేముడు పేరు కూడా ఎత్తనని శపథం కూడా చేసుకున్నాడు రామారావు.

అంతటితో కాకాలు పట్టడం కూడా ఒక కళేనని, అది అందరికీ రాదని, సుందరరావు లాంటి అదృష్టవంతుల సొత్తేనని గ్రహించి యిక తన ప్రయత్నాలు కట్టిపెట్టాడు కూడా...

రోజులు గడుస్తున్నాయి... ఉన్నట్టుండి ఒకి అనుకోని అవాంతరం వచ్చిపడి రామారావును కలవరపెట్టేసింది....ఆ వూరికి దగ్గర పల్లెటూర్లో వున్న వాళ్ళ ఆఫీసులో వేకెన్సీ వచ్చింది... అక్కడికి యీ ఆఫీసు నుండి ఎవర్నైనా బదలాయిస్తారని పుకారు పుట్టింది. ఆ పిడుగుపాటు ఎవరినెత్తిన పడుతుందోనని యెవరికివారు హడలిపోతున్నారు. కారణం ఆ పల్లెటూర్లో కాపురం పెట్టడం కష్టం. రోజూ వెళ్ళి రావడమూ అంతకంటే కష్టమే.

అందరికంటే ఈ వార్త విన్నాక రామారావు మరీ భయపడిపోతున్నాడు. ఇలాంటివేమున్నా వస్తే అందరిలోకీ తనే కదా లోకువ. యిప్పటికే వుదయం యెనిమిది నుంచి రాత్రి యెనిమిదిదాకా చేసినా యెవరి మెప్పు మెహర్బానీ లేదు గాడిద చాకిరీ తప్పించి.... ఇక అక్కడకు వేశారంటే తెల్లవారు ఝామున వెళ్ళి మళ్ళీ అర్ధరాత్రికి యింటికి చేరుకోవలసి వుంటుంది, ఇకతను తాత్సారం చేస్తే లాభం లేదు.... ఏదో వొక వుపాయం ఆలోచించాలి అనుకున్నాడు....

ఆ రోజు రామారావు బజారెళ్ళాడు.... దీపావళి పండక్కు కనీసం చిన్న పిల్లల

దీపావళి శుభాకాంక్షలతో

# పచ్చిపులుసు వెంకట సన్యాసయ్య అండ్ సన్స్,

25-8-77, మెయిన్‌రోడ్,
విశాఖపట్నం-1.

మెయిన్ డీలర్స్ :

1) ఆయుర్వేదాశ్రమము,
మద్రాసు

2) ఇండియన్
మెడిసిన్ హౌస్,
విజయవాడ

3) పి. సి. ఏ. అండ్‌కో,
పేరిదేపి

4) గోపాలకృష్ణా
ఆయుర్వేదఫార్మశీ,
విజయవాడ

లైసెన్సు డీలర్స్ :

సల్ఫరు, Safetyfuse
Blasting Powder.

(మా యొక్క ప్రత్యేకత
ఆయుర్వేద వనమూలికలు,
మందులు.)

## హఠాత్తుగా-!

తల కిందుగా వేలాడుతూ వెలిగే
బడ్డీకొట్టు దగ్గర తాడు
ఇంకా పెరిగి మధ్యకు విరుగు
తుందేమో
అన్నట్టుండే సరుగుడు చెట్టు
రూపాంతరం చెందకుండానే
అంతమయ్యే
ముళ్ళ గొంగళి పురుగు
చచ్చి విషమయ్యే గోడమీది బల్లి
భయపెడతాయి —
మన అస్తిత్వాల వెన్నుమీద
మొలిచిన
అవ్యవస్థను గుర్తుచేసి !

—ఓంకార్

---

కయినా బట్టలు తెమ్మని భార్య ఒకటే పోరు పెడుతుంటే ఒక యాభై రూపాయలు అప్పుచేసి బజారు కెళ్ళాడు....

అతడు షాప్‌లో కెళ్ళబోతుండగా దీపావళి మందు సామానుకొంటూ కనిపించాడు సుందర్రావు .... సుందర్రావుకు చిన్న పిల్లల్లేరే ....ఎవరికయి వుంటుంది... ఆఫీసరుగారి అబ్బాయిలకు కాదుగదా అనిపించిందతడికి.... అంతలో అతడి బుర్ర చురుగ్గా పనిచేసింది.... మెరుపులాంటి ఆలోచన తట్టింది....పిల్లలకు బట్టలు తీసుకోకుండానే సరాసరి ఆఫీసరు గారింటికి వెళ్ళాడు.... వాకిట్లో జమాను పిల్లల్ని ఆడిస్తున్నాడు....రామారావును చూడగానే వాళ్ళొచ్చి సైకిలెక్కి కూర్చుని, "బజారుకు తీసుకెళ్ళవా?" అంటూ ఎగబడ్డారు....

రామారావు మనసులోనే యీల వేసుకున్నాడు....సరాసరి వాళ్ళను దీపావళి మందు సామాను అమ్మే కొట్టుకు తీసుకు వెళ్ళాడు...ఆ కొట్టు అతడికి బాగా తెల్సినతడిది....

తీరా అక్కడికి తీసుకువెళ్ళాక తను చేసిన పని ఎంత తెలివితక్కువ పనో తెలిసివచ్చింది.. అది కావాలి.. యిది కావాలనడం తమ జన్మహక్కయినట్టు అవి కొనడం అతని బాధ్యత అయినట్టు వాళ్ళు రకరకాలవి కావాలని పేచీపెట్టారు పిల్లలు. చేసేది లేక జేబులోని యాభై రూపాయలు పెట్టి తాటాకు బుట్టనిండా మందు సామాను కొన్నాడు.... పైగా మా ఆఫీసరుగారికి మంచి బాగా కాలే మందులు కట్టు అని ఆ కొట్టతడి ప్రాణంతీసి పూరాగా మందు కూరించి సామాన్లు ఏరి పెట్టించాడు.


విజయగర్వంతో ఆ బుట్టను జాగ్రత్తగా అమ్మగారు చూస్తుండగా జమాను చేత లోపల పెట్టిస్తుంటే "రామారావుగారంటే యితడేనా ?...." అని ఆవిడడగడం కూడా విన్నాడు.

అమ్మయ్య యిన్నాళ్టికి ఈ జీపుడు అమ్మగారి కళ్ళబడ్డాడు. ఆమెగారి కళ్ళ బడితే ఆయనగారికి దయకలగడం యెంతసేపు అనుకుంటూ అమితానందంతో యింటికి చేరుకున్నాడు.

ఆ మరునాడు దీపావళి.. చీకటిపడింది. పిల్లలు మందులు కాలుస్తుంటే చూస్తున్నాడు రామారావు. తండ్రి అగ్గిపెట్టెలు, కాకరపూవొత్తులు. తాటాకు టపాకాయలు మాత్రమే తెచ్చాడని ఒకటే గునుస్తున్న పిల్లలకు."వారేయ్ . కాల్చిపారేసే వాటికి ఏవైతేనేమిరా . బోలెడు డబ్బు తగలెయ్యడం కాకపోతే.... ఏదీ యింటక్కడ ఈ తాటాకు టపాకాయ ఎలా కాలుతుందో చూడు...." అంటూ కొడుకులచేత టపాకాయలు కాల్పిస్తుండగా వాకిటి ముందు జీప్ ఆగింది.

"అయ్యగారు వున్నపళంగా పిల్చుకు రమ్మన్నారు." అని చెప్పాడు డ్రైవరు.

రామారావు ఆశ్చర్యపోయాడు.... అయితే ఎందుకూ, ఏమిటని అడక్కుండానే లోపలికి వెళ్ళి షర్టు వేసుకుని జీప్ ఎక్కాడు....




---

సంతోషాన్ని, స్వర్గాన్ని తప్ప దేనైనా కొనడానికి మనకి ఉపయోగపడే సాధనమే డబ్బు.

—అనన్

* * *

హాస్యమనేది సంభాషణకు ఉప్పులా రుచినిస్తుందేకాని అదే ఆహారం కానేరదు.

—హెజ్లిట్

---

మనసులో రకరకాల ఆలోచనలు.... ఎందుకు పిలిపించినట్లు.... 'మందు సామాన్లు ఎక్కడ కొన్నావోయి బ్రహ్మాండంగా కాలుతున్నయ్యే....మొత్తానికి మంచి సరుకే పటావు....' అని చెప్పడానికా....లేక ఆ పిల్లలసలే గడుగ్గాయిలు.... యీ లోపలే మందు సామానంతా కాల్చిపారెయ్య లేదుకదా....

'పిల్లలేడుస్తున్నారు.... జీపేసుకు వెళ్ళి అర్జెంటుగా మరి కాసిని పట్టుకురా ...' అంటాడేమో ....

అలాఅంటే ఏం చేసేటు?... ఆ కొట్టతడ్నే అప్పివ్వమని అడగాలి.... అని రకరకాలుగా ఆలోచిస్తున్నాడు....

రామారావు ఆఫీసరుగారింటి దగ్గర జీప్ దిగేసరికి తారాజువ్వ కంటే ఎక్కువగా ఎగిరిపడుతున్నాడు ఆఫీసరు.... మందు సామాను కాలుస్తూ వాళ్ళు కాల్చుకున్నట్ట పెద్దాడు! ....

"నీ కసలు బుద్ధనేది వుందా.... చిన్న పిల్లలకు ఏది కొనాలో, ఏది కొనకూడదో యింగిత జ్ఞానం వుండక్కర లేదా........ వాళ్ళకు ఆటంబాంబులు, అవుట్లు, చిచ్చుబుడ్లే కొంటారా?" అంటూ మండిపడుతున్నాడాయన ....

రామారావు పైప్రాణాలు పైనే పోయాయి....

"వాళ్ళు....వాళ్ళు.... కావాలని.... పేచీ...." అనబోయ్యాడు....

మళ్ళీ ఖస్సున లేచాడాయన ....

"పిల్లలు వాళ్ళకేం తెలుసు....ఆ జ్ఞానం నీకుండాలి.... అసలు ఎవరు కొనమన్నారు నిన్ను యివన్నీ ... ఛీ....ఛీ.... వుత్త యూస్‌లెస్ ఫెలోవి... అసలు.... అసలు నువ్విక్కడ వుండడానికి తగవు.... పోన్లే అని చూస్తున్నాను యిన్నాళ్ళూ.... పో....ఆస్పత్రికి తీసుకెళ్ళి మందేయించుకురా ముందు....'

పిల్లవాడ్ని ఎత్తుకుని జీప్ ఎక్కుతున్న రామారావుకు పాపం ఆఫీసరుగారన్న మాటలే చెవుల్లో మారు మ్రోగుతుంటే ముచ్చెమటలు పోశాయి !....